# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 83 | పేజీలు : 08 | సోమవారం | 30-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


### గల్ఫ్ దేశాలకు ప్రధాని
# మోదీ కృతజ్ఞతలు

**కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస**

**పశ్చిమాసియా సంక్షోభంలో భారతీయులను ఆదుకున్న గల్ఫ్ దేశాలు**

**విమాన సర్వీసులు నిలిచినప్పుడు తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు**

**బలమైన దౌత్య సంబంధాల వల్లే ఇది సాధ్యమైందన్న ప్రధాని మోదీ**



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర



2

### రష్యా కీలక ఓడరేవుపై
# ఉక్రెయిన్ పంజా..

**నిలిచిన ఇంధన ఎగుమతులు**

**రష్యాలోని ఉస్త్-లుగా ఓడరేవుపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడి**

**బాల్టిక్ తీరంలోని కీలక గ్యాస్ టెర్మినల్‌ను లక్ష్యంగా చేసుకున్న డ్రోన్లు**

**ఇది ఉగ్రచర్యగా అభివర్ణించిన రష్యా, ప్రతీకారం తప్పదని హెచ్చరిక**

### ఇంకా ఎందుకు
# అరెస్ట్ చేయలేదు?

**కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి**

**కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావుపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శ**

**పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ సీట్లు, ఓట్లు పంచుకున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపణ**

**అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించామని స్పష్టం చేసిన ప్రభుత్వం**

**సలహాలిచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటైపోయిందని ఎద్దేవా**







2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం శాసనసభలో సూటిగా ప్రశ్నించారు. ఈ అంశాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రం వద్ద ప్రస్తావించాలని ఆయన సూచించారు. సలహాలు ఇచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్

### మంత్రి పొంగులేటిని
# బర్తరఫ్ చేయాలి

**గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**




2

**అక్రమ మైనింగ్ ఆరోపణలపై మంత్రి పొంగులేటిని తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్**

**గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్, హరీశ్ రావు నిరసన**

**రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై సభా సంఘంతో విచారణకు పట్టు**

**మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపణ**

**ప్రభుత్వం స్పందించకుంటే గవర్నర్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరిక**

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,... తరువాయి 2లో



2

# కౌశిక్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫారసు..

### కఠిన చర్యలు తీసుకోవాలన్న రేవంత్ రెడ్డి

**సీనియర్ నేత కడియం శ్రీహరి పట్ల అనుచిత ప్రవర్తన**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫారసు**

**కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచన**

**కేసీఆర్‌కు దళిత వ్యతిరేక చరిత్ర ఉందంటూ రేవంత్ తీవ్ర విమర్శలు**

**ఇది ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని బీఆర్ఎస్ ఎదురుదాడి**

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పి. కౌశిక్ రెడ్డి వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. సీనియర్ సభ్యుడు, దళిత నేత కడియం శ్రీహరి పట్ల ఆయన అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం

### సీఎం రేవంత్ రెడ్డితో
# మేనకా గాంధీ భేటీ

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనక గాంధీ**

**సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ**

**వీధికుక్కల సంరక్షణ, గోశాలల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చలు**

**రాష్ట్రంలో చేపడుతున్న జంతు సంక్షేమ చర్యలను వివరించిన అధికారులు**

**ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, ప్రశంసలు తెలిపిన మేనకా గాంధీ**



2

### తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15 శాతం కట్...



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. అలాంటి వారి జీతంలో 15 శాతం వరకు కోత విధించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లును ఆదివారం తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వ, ప్రైవేట్

### రాష్ట్రమంతటా
**ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు**
# పసుపు పండుగ..

**ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు**

**మంగళగిరిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన చంద్రబాబు, లోకేశ్**

**గ్రామాల్లో పండుగలా సంబరాలు జరుపుకుంటున్న శ్రేణులు**



2

### యూత్ కోసం
# స్పెషల్ అజెండా

**తమిళ యువత కోసం 10 సూత్రాల ఎజెండాను ప్రకటించిన నటుడు విజయ్**

**అధికారంలోకి వస్తే అమలు చేస్తామని, ఇది తన గ్యారంటీ అని స్పష్టీకరణ**



2

**డ్రగ్స్ రహిత తమిళనాడు, విద్య కోసం రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణం**

**ప్రభుత్వ ఉద్యోగాలకు వార్షిక క్యాలెండర్, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం**

**స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ప్రోత్సాహకాలు**

### గల్ఫ్ దేశాలకు ప్రధాని

# మోదీ కృతజ్ఞతలు

మొదటి పేజీ రువాయి

మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

# పసుపు పండుగ..

మొదటి పేజీ రువాయి

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులు పండుగలా జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను చంద్రబాబు పేరుపేరునా పలకరించి, వారిలో ఉత్సాహం నింపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి, వారితో కలిసి ఆశీనులవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం పార్టీ కార్యాలయంలోనే కాకుండా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. పార్టీ జెండాలు ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఏపీ పసుపుమయంగా మారింది.

# కౌశిక్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫారసు..

మొదటి పేజీ రువాయి

ప్రసాద్ కుమార్ ఆదివారం ప్రకటించారు. అంతకుముందు, శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ మేరకు సభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు, ఆయన బాడీ లాంగ్వేజ్ ఒక సీనియర్ దళిత నేతను అవమానించేలా ఉన్నాయని అధికార కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కడియం శ్రీహరి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమానమైన స్థాయి ఉన్న నేత అని, అలాంటి వ్యక్తిని సభలో అవమానించడం సరికాదని అన్నారు. ఈ విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఒక దళిత వ్యతిరేకి అని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని ఆరోపించారు. దళిత స్పీకర్‌ను ఎదుర్కోలేకే కేసీఆర్ సభకు రావడం లేదని, గతంలో డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేసి దళిత సమాజాన్ని అవమానించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవితో పాటు అనేక మంది దళిత నేతలకు కీలక పదవులు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే, ఈ చర్యను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని ఆయన ఆరోపించారు. కడియం శ్రీహరి ఏ పార్టీకి చెందినవారో చెప్పాలని మాత్రమే కౌశిక్ రెడ్డి అడిగారని, రెవెన్యూ మంత్రిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి దృష్టి మరల్చేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోందని అన్నారు. కాగా, 2024లో బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌కు దగ్గరైన 10 మంది ఎమ్మెల్యేలలో కడియం శ్రీహరి ఒకరు కావడం గమనార్హం.




### రష్యా కీలక ఓడరేవుపై

# ఉక్రెయిన్ పంజా..

మొదటి పేజీ రువాయి

ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయలాంటి ఉస్త్-లుగా ఓడరేవుపై ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడింది. బాల్టిక్ సముద్ర తీరంలో ఉన్న ఈ పోర్టులోని గ్యాస్ టెర్మినల్‌పై జరిగిన దాడితో భారీగా మంటలు చెలరేగాయి. ఫలితంగా, అక్కడి కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు సమీపంలో ఉన్న ఉస్త్-లుగా పోర్టు రష్యా ఇంధన ఎగుమతులకు అత్యంత కీలకమైన కేంద్రం. ఐరోపా, ఆసియా దేశాలకు ఇక్కడి నుంచే అధిక మొత్తంలో చమురు, గ్యాస్ సరఫరా అవుతాయి. ఉక్రెయిన్ ప్రయోగించిన సుదూర శ్రేణి డ్రోన్లు రష్యా గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకుని, నేరుగా గ్యాస్ నిల్వ ట్యాంకర్లను ఢీకొట్టాయి. దీంతో అక్కడ పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం సంభవించి, కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఉక్రెయిన్ గత కొంతకాలంగా ఇలాంటి దాడులకు పాల్పడుతోంది. రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలు, ఇంధన నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటోంది. తాజా దాడిలో చమురు శుద్ధి యంత్రాలు (ఫ్రాక్షనేషన్ టవర్లు) దెబ్బతినడంతో రష్యా ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ దాడిని రష్యా రక్షణ శాఖ ధృవీకరించింది. కొన్ని డ్రోన్లను కూల్చివేశామని, అయితే మరికొన్ని లక్ష్యాన్ని ఛేదించాయని తెలిపింది. దీనిని ఒక 'ఉగ్రవాద చర్య'గా అభివర్ణించిన రష్యా, తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఉక్రెయిన్‌ను హెచ్చరించింది.

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి

మొదటి పేజీ రువాయి

శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

### ఇంకా ఎందుకు

# అరెస్ట్ చేయలేదు?

మొదటి పేజీ రువాయి

రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. సభ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకరించాలని బీజేపీ సభ్యుడు వెంకటరమణారెడ్డి సూచించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని మేం మాత్రమే కాదు, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా బీజేపీ నేతలందరూ ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. వారి మాటలను నమ్మి మేము కేసును సీబీఐకి అప్పగించాం. కానీ నెలలు గడుస్తున్నా కేసీఆర్, హరీశ్‌రావులపై కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు" అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు, ఓట్లు పంచుకున్నాయని ఆయన ఆరోపించారు. ముందుగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుందని ఆయన చురక అంటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. "మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లోని ప్రైవేట్ పరిశ్రమల యజమానులను హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు బెదిరించి 'ధరణి' పోర్టల్ ద్వారా వందల ఎకరాల భూమిని తన పేరు మీదకు మార్చుకున్నారు. హరీశ్‌రావు ఒప్పుకుంటే ఈ విషయంపై సభా సంఘం వేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్, వెంకటరమణారెడ్డికి హరీశ్‌రావు నిజాయితీపరుడని నమ్మకం ఉంటే, ఈ విచారణకు అంగీకరించాలి," అని సవాల్ విసిరారు. మరోవైపు, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభను బీఆర్ఎస్ అడ్డుకోవడంపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 నుంచి జరిగిన అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ప్రభుత్వమే విచారణకు ఆదేశించిన తర్వాత మళ్లీ సభా సంఘం అవసరం లేదని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డితో మేనకా గాంధీ భేటీ

మొదటి పేజీ రువాయి

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# యూత్ కోసం స్పెషల్ అజెండా

మొదటి పేజీ రువాయి

తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, యువతనే లక్ష్యంగా చేసుకుని కీలకమైన అడుగులు వేస్తున్నారు. ఆదివారం నుంగంబాక్కంలో జరిగిన ఓ కార్యక్రమంలో, రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చేందుకు ఉద్దేశించిన 10 పాయింట్ల సమగ్ర యూత్ అజెండాను ఆయన ఆవిష్కరించారు. తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, ఇవి కేవలం వాగ్దానాలు కావని, ఒక 'గ్యారెంటీ' అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక హామీ కాదు, ఇది టీవీకే గ్యారెంటీ... మీ సోదరుడు విజయ్ గ్యారెంటీ" అని యువతతో నేరుగా సామాజిక ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై స్పందిస్తూ, విద్య, ఉపాధి, పాలన సంస్కరణలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

విజయ్ ప్రకటించిన ముఖ్య హామీలు ఇవే:

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం 'తమిళనాడు రిక్రూట్‌మెంట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్' తీసుకొస్తామని విజయ్ తెలిపారు. దీని ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీకి ఒక స్థిరమైన క్యాలెండర్ విడుదల చేసి, ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 25 ఏళ్లు పైబడిన పట్టభద్రులకు నెలకు రూ. 4,000, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసినవారికి రూ. 2,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో 'ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్' కింద రూ. 20 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందిస్తామన్నారు. అలాగే, ఏటా ఐదు లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్లకు రూ. 10,000, డిప్లొమా హోల్డర్లకు రూ. 8,000 స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు రూ. 25 లక్షల వరకు రహిత రుణాలు అందిస్తామన్నారు. అలాగే, కనీసం 75% స్థానికులకు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను ప్రోత్సహించడానికి "తమిళ్ ఎంప్లాయ్‌మెంట్ క్రెడిట్ సిస్టమ్" ప్రవేశపెడతామని తెలిపారు. "మత్తుపదార్థాల రహిత తమిళనాడు"ను నిర్మించడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని విజయ్ స్పష్టం చేశారు. ఇందుకోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ-డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక సంస్థల్లో 'చీఫ్ మినిస్టర్స్ పీపుల్ సర్వీస్ అసోసియేట్స్'గా యువతను నియమించి, వారికి నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఇస్తామన్నారు. విధాన రూపకల్పనలో యువత భాగస్వామ్యం కోసం 'యూత్ అడ్వైజరీ కౌన్సిల్' ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వీటితో పాటు, 1.5 లక్షల మంది యువతకు 'క్రియేటర్-ప్రెన్యూర్' కార్యక్రమం కింద మూలధనం, రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు వంటివి తన అజెండాలో ఉన్నాయని విజయ్ వివరించారు. ఈ ప్రకటనలన్నీ తమిళనాడు యువత భవిష్యత్తును సురక్షితం చేయడానికేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ యువత కేంద్రంగానే రాజకీయాలు చేస్తుందని విజయ్ స్పష్టం చేశారు.

# తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15 శాతం కట్...

మొదటి పేజీ రువాయి

రంగ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, వయోవృద్ధుల శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభలో "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు, 2026"ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ దీనికి మద్దతు తెలిపారు. ఈ కొత్త చట్టం ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని తేలిన ఉద్యోగుల స్థూల జీతం (గ్రాస్ శాలరీ) నుంచి 15 శాతం కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రులకు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించడంలో ఈ బిల్లు ఒక చరిత్రాత్మక ముందడుగు అని అభివర్ణించారు. సమాజంలో మానవ సంబంధాలు, బంధుత్వాలు బలహీనపడి, కేవలం సంపాదన, భౌతిక సుఖాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నవారు కన్నీరు పెట్టే పరిస్థితి రావడం సమాజానికి మంచిది కాదు. తల్లిదండ్రులను గౌరవించని వారిలో భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చాం" అని సీఎం స్పష్టం చేశారు

# ఉయ్యాలవాడలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## రూ. 2.25 లక్షల ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందజేత

**మహబూబాబాద్, మార్చి 29, హైదరాబాద్ పల్స్ (ప్రతినిధి):**
డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఆదివారం ఘనంగా పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్యాం బాబు, కాంగ్రెస్ మండల నాయకుడు తాళ్ళూరి హనుమ, గ్రామ అధ్యక్షుడు జవ్వాజీ రామారావు సమక్షంలో లబ్దిదారులు బాసనబోయిన ఉపేందర్‌కు 60,000, తుమ్మల మధుసూదన్‌కు 18,500, కర్నే నరసమ్మకు 29,500, వట్టెకోట యాకూబ్‌కు 40,000, నున్నా తులసికి 30,000, లింగనబోయిన సీతమ్మకు 25,000, నున్నా విజయకు 22,000 చొప్పున మొత్తం 2,25,000 రూపాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు చెన్నబోయిన వీరస్వామి, గుడిమల్ల రమణజ్యం, మీగడ లింగయ్య, పగిడిపాల ఉపేందర్, నున్నా బాబు, మీగడ మల్లయ్య (వెంకన్న) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకుడు తాళ్ళూరి హనుమ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సహాయం ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తోందన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌లకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



# 18 వ పంచముఖి ఉత్సవాలు... గోడపత్రిక విడుదల చేసిన మఠాధిపతులు

- ఏప్రిల్ 2 న ఆంజనేయ స్వామి జయంతి
- జగద్గురు విగ్రహ ప్రతిష్ఠ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, జహీరాబాద్ :**
జహీరాబాద్ పట్టణంలోని పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థానంలో 18వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ, ట్రస్టు సభ్యులు తెలిపారు. ఆదివారం ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, డాక్టర్. సిద్దేశ్వరానందగిరి మహారాజ్, నందినిగిరి మాతతో కలిసి ట్రస్టు సభ్యులు పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థాన ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 1, 2 తేదీలలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ఆంజనేయస్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నూతన ధ్వజస్తంభం, నవగ్రహ దేవతల విగ్రహాలతో పాటు జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తుల రాక కోసం ఇప్పటికే పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ చారి, నర్సింహారెడ్డి, నరేందర్ చారి, సునీల్ కుమార్, నారాయణ రెడ్డి, క్రాంతి కిరణ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అనైతికమైన వార్తలు రాస్తే జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం

- ఓ దినపత్రికలో వచ్చిన వార్త అవాస్తవం
- పరిశుభ్రత, పారిశుధ్యంలో కోహిర్ మున్సిపల్ నం 1
- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, జహీరాబాద్:**
కోహిర్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడిన విషయం అందరికి తెలుసు ఇప్పటివరకు నూతన మున్సిపాలిటీకి ఎటువంటి నిధులు లేకపోయిన తమ సొంత నిధులు వెచ్చించి గత పక్షం రోజుల నుండి ప్రతి వార్డులో చెత్త సేకరణ చేపడుతున్నాం, చెత్త సేకరించి డంపు చేసిన చెత్త ఫొటోలో సేకరించి కక్షపూరీతంగా వార్తలు రాయడం సరైన విధానం కాదని అటువంటి వార్తలు ఎవరైన రాస్తే జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసి వారిపైన చర్యలు తీసుకుంటామని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ తీవ్రంగా ఖండించారు. అనైతికమైన వార్తలు రాసేముందు తమను సంప్రదించాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా నేను ఎన్నిక కావడంతో జీర్ణించుకోలేక తనపై కక్షపూరితంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నిధులు లేకపోయిన కోహిర్ మున్సిపాలిటీని చెత్త సేకరణలో నం1,గా నిలుపుతున్నామని అన్నారు. ఇకముందు ఎవరైన ఇటువంటి అనైతిక చర్యలకు పాల్పడితే జిల్లా అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకుంటామని అన్నారు.





# భారతీయుల ప్రాణాలతో కాంగ్రెస్ గేమ్స్.. కేరళలో ప్రధాని మోడీ ఫైర్

**పశ్చిమాసియా యుద్ధంపై కాంగ్రెస్ వ్యాఖ్యలు గల్ఫ్ భారతీయులకు ప్రమాదకరమని ప్రధాని మోదీ హెచ్చరించారు.**

**కేరళలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ అవినీతిపై మండిపడ్డారు.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, మెయిన్ డెస్క్ :**
పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమని, ఓట్ల రాజకీయం కోసం కోటి మంది భారతీయుల ప్రాణాలను ఆ పార్టీ పణంగా పెడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. ఆదివారం కేరళలోని పాలక్కాడ్‌లో జరిగిన ఎన్డీయే భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్, ఎల్డీఎఫ్ కూటములపై విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతున్న తరుణంలో, భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని ఆయన చెప్పారు. ముఖ్యంగా కేరళకు చెందిన లక్షలాది మంది గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారని, వారి భద్రత కోసం రాయబార కార్యాలయాలు 24 గంటలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇంతటి సున్నితమైన అంతర్జాతీయ సంక్షోభం సమయంలో కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలు గల్ఫ్ దేశాల్లో ఉన్న మన వారిని ఇబ్బందుల్లో నెట్టేలా ఉన్నాయని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ఇంత దిగజారుతుందా? అని నిలదీశారు.

**దౌత్యపరమైన వ్యూహాలు – అంతర్జాతీయ చర్చలు**

ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య మొదలైన ఈ యుద్ధం ప్రపంచ ఇంధన భద్రతను ప్రమాదంలో నెట్టిందని ప్రధాని అన్నారు. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం వాటా ఉన్న 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్'పై ఇరాన్ ఆంక్షలు విధించడం ఆందోళనకరమని ఈ క్రమంలో తాను సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, ఇరాన్, ఇజ్రాయెల్ వంటి దేశాల నేతలతో పాటు డొనాల్డ్ ట్రంప్‌తో కూడా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు మోడీ వెల్లడించారు.

**యూడీఎఫ్, ఎల్డీఎఫ్ లూటీ:**
కేరళం దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయిందని ప్రధాని అన్నారు. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనేక కుంభకోణాలకు పాల్పడుతూ రెండు కూటములు అధికారాన్ని మార్చుకుంటున్నాయన్నారు. జాతీయ స్థాయిలో ఈ రెండు కూటములు పార్టీలు కలిసి పనిచేస్తాయని రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయని ఫైర్ అయ్యారు. కేరళ రాజకీయాలపై స్పందిస్తూ.. దశాబ్దాలుగా ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములు రాష్ట్రాన్ని లూటీ చేశాయని ప్రధాని ఆరోపించారు. వీరిద్దరి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కేంద్రం పంపే నిధులను రాష్ట్రంలోని పాలకపక్షాలు పక్కదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. కేరళంలో యువత, మహిళలు, రైతులు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని మోడీ ధీమా వ్యక్తం చేశారు. కేరళ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.



# నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసిన తాతా మాధవి లత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పినపాక నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ తాత మాధవి లత , మండల నాయకురాలు బందుల వెంకట నరసమ్మ ఈరోజు సారపాక ప్రధాన కూడలి లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా తాతా మాధవి లత మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అని నినాదాన్ని ఇచ్చిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచింది. టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చింది. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ ప్రపంచంలో తెలుగువారిని నెం.1 గా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

# సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు అక్షరాస్యులు కావాలని ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, నారాయణఖేడ్ :**
మనూరు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సంఘాలలో ఆదివారం రోజు ఉల్లాస్ మహిళా సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు అక్షరాస్యులు కావాలని ఉద్దేశంతో ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా గత మూడు నెలల నుంచి అన్ని గ్రామాలలో చదువు నేర్పించడం వాలంటరీ ద్వారా చదువు నేర్పించడం జరిగింది. దానిపై చదవడం రాయడం గుణించడం ఈ మూడు అంశాలకు సంబంధించి ఆదివారం రోజు జిల్లా వ్యాప్తంగా డి.ఆర్.డి.ఏ మేడం ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు మండలంలో 95% ఎగ్జామ్ హాజరు కావడం జరిగింది. అనంతయ్య ఏపిఎం సిసి సాయిలు సిసి హనుమండు సీసీ హనుమంత్ రెడ్డి అన్ని గ్రామ సంఘాల పాల్గొనడం జరిగి

# నూతన ట్రాన్స్ఫారం ను ప్రారంభోత్సవం చేసిన ఉపసర్పంచ్ గుండె వెంకన్న



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహడ్ మండల కేంద్రంలోని గౌతమిపురం కాలనీ ఎల్టిలో "లో ఓల్టేజ్" సమస్యతో ప్రజలు కొంత కాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని బూర్గంపహడ్ సబ్ స్టేషన్ ఫోర్ మెన్ ఆదినారాయణ లైన్మెన్ జిలాని నూతన ట్రాన్స్ఫారం ను ఏర్పాటుచేసి లైన్ కు మరమత్తులు చేసారు. నేడు బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టించి, ఆ విద్యుత్ లైన్ ను ఆన్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహడ్ విద్యుత్ కార్యాలయం ఫోర్ మెన్ ఆదినారాయణ, లైన్ మెన్ జిలానీ. వారి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల తరలింపు కార్యక్రమం చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి మున్సిపల్ పరిధిలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ వీధి కుక్కలను పట్టుకునే కార్యక్రమం ఆదివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి అన్ని వార్డులలో కుక్కలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. మరియు కుక్కలు ఎక్కువగా గుంపులు ఉన్నచోటు వాట్సప్ ద్వారా కౌన్సిలర్లకు, మున్సిపల్ సిబ్బందికి సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలను అపహరించి అత్యాచార యత్నం.. ఇద్దరు నిందితుల అరెస్టు

### అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్ అరెస్టు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, నిర్మల్ :**
నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ ప్రాంతంలో శనివారం రాత్రి ఇద్దరు బాలికలను అపహరించి, అత్యాచార యత్నం చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులు అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్‌లను నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాల మేరకు, ఇద్దరు బాలికలను అపహరించి వారి పై అత్యాచార యత్నం చేయడానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, నిందితులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. బాధిత బాలిక ఎస్సీ వర్గానికి చెందినది కావడంతో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. సకాలంలో నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసిన పోలీసులను అభినందిస్తున్నారు.

# వార్ ఎఫెక్ట్‌తో కండోమ్‌ల కొరత... భారీగా తగ్గిన తయారీ.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, వెబ్ డెస్క్:** ఇజ్రాయెల్ – ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక సంక్షోభాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ పై ఆదారపడిన అనేక వస్తువుల కొరత ఏర్పడుతుంది. గత నెల రోజులుగా కొనసాగుతున్న ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా సామాన్యుల జీవితాలపై రకరకాలుగా ప్రభావం చూపుతోంది. తాజాగా కండోమ్‌ల తయారీ పై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా కండోమ్‌ల తయారీలో లూబ్రికేషన్ కోసం వాడే సిలికాన్ ఆయిల్ కొరత ఏర్పడడంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. దీనికి తోడు కండోమ్ చిరిగిపోకుండా ఉండటానికి ఉపయోగించే అమ్మోనియా ధరలు 40 శాతానికి పైగా పెరగడం తయారీదారులకు పెను భారంగా మారినట్లు తెలుస్తోంది. అనేక సంవత్సరాలుగా గల్ఫ్ దేశాల నుంచే సుమారు 86 శాతం అమ్మోనియా దిగుమతి అవుతుంది. అయితే హోర్ముజ్ జలసంధి మూసివేతతో రవాణా నిలిచిపోయి సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణా ఇబ్బందుల వల్ల రానున్న రోజుల్లో కండోమ్‌ల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ప్రజల ప్రాణాలతో వ్యాపారం... ఎరులైపరుతున్న నాటుసారా.!

**ప్రత్తిపాడు, మార్చి 29, హైదరాబాద్ పల్స్ న్యూస్:**
ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి నాటుసారా విక్రయాలు కొనసాగుతున్న ఘటన కాకినాడ జిల్లాలో కలకలం రేపుతోంది. ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం సిరిపురం చిన్నంపేట గ్రామంలో అక్రమ నాటుసారా విక్రయాలు ఎరులైపోతున్నాయి. గ్రామస్తుల ప్రకారం, ఈ విషయాన్ని పలుమార్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి ఫలితం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కేవలం ఫార్మాలిటీగా వచ్చి వెళ్లిపోతున్నారే తప్ప, కట్టడి చేసే చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గతంలో నాటుసారా సేవించి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ప్రగడవరం మరియు పరిసర ప్రాంతాల్లో అక్రమ సారా విక్రయాలు యథావిధిగా కొనసాగుతున్నాయని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ పరిస్థితులపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని నాటుసారా వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ అక్రమ వ్యాపారంపై అధికారుల చర్యలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.



# బీటీ రోడ్ లు ఏర్పాటు చేయాలి

## దాసరి పాండు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తిమ్మాపురం ఎక్స్ రోడ్ నుండి ఆత్మకూరు సబ్‌స్టేషన్ వరకు బిటి రోడ్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో బిటి రోడ్లు ఏర్పాటు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సిసి రోడ్లు బీటీ రోడ్లు నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా రోడ్ల నిర్మాణం లేక రోడ్లు నిర్మాణం చేయలేకపోవడం వల్ల అంతర్గత రోడ్లు మట్టి రోడ్లుగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పట్టణాల్లో ఉన్న స్థానిక సమస్యలు మౌలిక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారం చేసి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన ఆత్మకూరు మండల కేంద్రంలో సబ్ స్టేషన్ నుండి ఆత్మకూరు తిమ్మాపురం ఎక్స్ రోడ్ వరకు బీటీ రోడ్డు లేక ప్రజలు ఆక్సిడెంట్లకు వర్షం పడడంతో రాకపోకులకు అనేక సమస్యలు గురవుతున్నారని ఈ సమస్య పరిష్కరించడంలో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు అధికారులకు చిత్తశుద్ధి లేదని మండలంలో స్థానికంగా పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణం చేపట్టి సిసి రోడ్లు లేదా బిటి రోడ్లు నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, సత్యనారాయణ రెడ్డి, రాసమల్ల సత్తయ్య, మల్లెల శ్రీశైలం, ఏపూరి బుగ్గరాములు, నరేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకాదశి హరే రామ హరే కృష్ణ నామ నగర సంకీర్తన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువంగిరి జిల్లా, రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మర్కుక్ శ్రీ పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో భగవత్సేవా సమాజం ఏకాదశి నగర సంకీర్తన రేణికుంటలోని అతి పురాతనమైన మహిమాన్వితమైన శ్రీ భవానీ శంకరస్వామి శివాలయం నుండి ఏకాదశి హరే రామ హరే కృష్ణ నామ నగర సంకీర్తన చైత్ర శుక్ల ఏకాదశి ఆదివారం ఉదయం 5:30 నుండి రేణికుంటలోని పురవీదుల గుండా హరే రామ హరే కృష్ణ కీర్తన చేస్తు నగర సంకీర్తన నిర్వహించటం జరిగింది. తదనంతరం ఆలయ అర్చకులు శ్రీ రేగొండ పాండురంగం శ్రీ భవానీ శంకరస్వామి వారికి పంచామృత అభిషేకం అష్టోత్తర శత నామ పూజ నిర్వహించి నైవేద్యం నివేదనచేసి మంగళ నీరాజనం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ భవానీ శంకర భక్త బృందం రంగ నవీన్, అడేపు రమేష్, బిట్ల నరేష్, బూర్గు శేఖర్ రెడ్డి, అవదూత బాబు, పబ్బోజు శ్రీధర్, ఆడెపు వెంకటయ్య, అవదూత నర్శింహులు, మాచర్ల మల్లేష్ తధితరులు భగవత్ సంకీర్తనలో పాల్గొన్నారు.



# కన్నెగుండ్ల గ్రామ కోలాట బృందానికి చీరల పంపిణీ

## తాళ్ళూరి గంగాధర్ చేతుల మీదుగా సహాయం

**మహబూబాబాద్, మార్చి 29, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని కన్నెగుండ్ల గ్రామంలో కోలాట బృందానికి ఆదివారం చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి గంగాధర్ పాల్గొని, మహిళా కోలాట బృంద సభ్యులకు సుమారు 30 చీరలను అందజేశారు. గ్రామీణ సాంప్రదాయ కళలను ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన గంగాధర్ తెలిపారు. కోలాటం వంటి సాంస్కృతిక కళలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కన్నెగుండ్ల గ్రామానికి తమ తండ్రి తాళ్ళూరి బాబు విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. రానున్న రోజుల్లో తాళ్ళూరి బాబు ట్రస్టు ద్వారా పేద ప్రజలకు వివిధ రకాల సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్య, ఆరోగ్యం, ఆర్థిక సహాయం వంటి రంగాల్లో ట్రస్టు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్నెగుండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం రమ్యా సంపత్, ఉప సర్పంచ్ స్వామి, తాళ్ళూరి రామయ్య, వంకాయలపాటి రామారావు, నజీర్, రామ్ లాల్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను వెంటనే తగ్గించాలి

**-గ్యాస్ కొరత కు బీజేపీ ప్రభుత్వ విధానాలే కారణం**

**-బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి**

**-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
పెరిగిన గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో రామవరం లో నిరసన కార్యక్రమం చేపట్టారు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే, ఫహీమ్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహారిస్తూ తన ఆధిపత్యాన్ని చాలయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్భదించడం, ఇరాన్ పై ఇజ్రయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభనికి కారణమవుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం అమెరికాకు దాసోహమై దేశ స్వరాభౌనత్వాన్ని మంతాగాలిపారని ఫహీమ్ అన్నారు యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్, పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరాం చేపెట్టి ఇప్పుడు ఒకసారి గా ప్రజలపై భారం రుద్దె విదంగా గ్యాస్ ధరలను పెంచడం హెయమైన చర్య అన్ని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి 60 రూ, పెంచడం గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో, హోటల్స్, హాస్టల్స్, మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపారించ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని




డ్యాయ్యాబట్టారు. ఇది పూర్తిగా ప్రధాని నరేద్ర మోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ అరికట్టాలని ఫహీమ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే, ఖయ్యుమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మజ్జిగ రణధీర్, రసూల్, పట్టణ నాయకులు కొయ్యడా రవి, నాగారుజు, శివ ,సంజయ్, తరుణ్, శ్రీకాంత్, చిన్ను, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలో శ్రీ పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా, రఘునాథపురం భగత్సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో స్వస్తి శ్రీపరాభవ నామ సంవత్సరం, చైత్రమాసం అదివారం తెలుగు నూతన సంవత్సరంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు, శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవముగా హరే రామ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించి భగవాన్ నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్, దుదుక బాలాజీ, మాడూరి సునంద, చేన్న బాల సిద్ధులు, రేగొండ వెంకటేష్, ఉప్పల రమేష్, బెజగం ఆత్మలింగశీ, లోక శ్రీనివాస్, బల్ల వివేక్, బింగి శివరాజ్, లోక మల్లేశం, బల్ల నాగభూషణం, సామల రమేష్, వెంగల్ దాస్ నాగేష్, లోక సాయి చరణ్, శివ శంకర్ లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఐక్యతే అభివృద్ధికి మూలం : ఎంపీ రఘునందన్ రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, సంగారెడ్డి ప్రతినిధి:** ఐక్యతే అభివృద్ధికి మూలమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి మరో ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి సహకారం అందిస్తానని తెలిపారు. సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో భవన నిర్మాణానికి కేటాయించిన భూమిపై కూడా ఎంపీ స్పష్టత ఇచ్చారు. భూమికి సంబంధించిన లీగల్ అంశాలు పరిశీలించి, భవన నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు, వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.



# స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ "మార్త" కుటుంబం వినతి

**ఆలేరు ప్రజలు, రైతుల పక్షాన "సామాజిక చైతన్య వేదిక" పేరుతో ప్రభుత్వ విప్ బీర్లకు లేఖ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
ప్రశంసతో కూడిన వినతి పత్రం రాజపేట మండల కేంద్రానికి చెందిన మార్త కవిత వెంకటేశం, జయశ్రీ జగదీష్, సామాజిక చైతన్య వేదిక సభ్యులు ఆలేరు నియజకవర్గం ప్రజలు, రైతుల పక్షాన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నారు. లేఖ సారాంశం ఈ విధంగా ఉంది. లివిషయంలి ఆలేరు నియజకవర్గంలో ప్రజలను, రైతులను ఇబ్బందులు పెడుతున్న కోతుల గురించి వాటి సంతాన నియంత్రణ కొరకు జిల్లాలో ఒక సంతాన నియంత్రణ దవాఖాన స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటు గురించి.... మన ముత్తాతే కదా ఈ 'కోతి' వాటికి లేదు వావి వరసల 'స్మృతి' అందుకే దాటిపోయింది సంతానపు 'పరిమితి' అడ్డూ అదుపూ లేనిదే వాటి 'రీతి' కుంటుపడుతోంది నేడు ఆహార ఆర్థిక 'ప్రగతి' విసిగి వేసారిపోతుంది మానవ 'జాతి' ఇక మనకు మిగిలేది దుర్ 'గతి' మేల్కోనకపోతే అంతా అధో'గతి' ఇందుగలదు అందులేదని సందేహము వలదు అన్నట్టుగా ఈ మధ్య కాలములో ప్రతీ ఊరిలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. వాటి స్వైర విహరము వలన సమస్త ప్రజానీకానికి ఎన్నో రకాలుగా ఇబ్బందులు కలుగుచున్నవి. ఏ మాత్రము మానవాళికి ఉపయోగపడక, చేటు తెచ్చే విధముగా, పంటలను, కూరగాయలను, పండ్లు మొక్కలను పాడు చేస్తూ, నానా భీభత్సము సృష్టిస్తున్న ఈ కోతులను నియంత్రించకపోతే మానవాళికి పెను ప్రమాదముగా మారే అవకాశము ఉన్నది. వ్యవసాయదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అందరూ అలోచించి, తగు పరిష్కారము చూపవలసిన సమయము ఆసన్నమైనది. ఏ మాత్రము ఆలస్యము చేసినా భారీ మూల్యము చెల్లించుకోవాల్సి వస్తుంది. మొన్న జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గ్రామస్థులు నీళ్ళు, పారిశుద్ధము, అభివృద్ధి మొదలగు వాటి గురించి అడగకుండా కేవలము ఈ కోతుల భాద నుండి విముక్తి కలిగించమని అడిగినారంటే వారి ఇబ్బందులు కష్టాలు ఏ విధముగా ఉన్నాయో అర్థము చేసుకోవచ్చు. వాటి బాధ నుండి విముక్తి కలిగిస్తానని హామి ఇచ్చిన వారికే ఓటు వేసి గెలిపించారని తెలుస్తోంది. సర్పంచులుగా గెలిచి ఇచ్చిన మాటకు కట్టుబడి, లక్షల రూపాయలు వెచ్చించి దూర ప్రాంతాలకు తరలించారని కూడా తెలుస్తుంది. కాని అది తాత్కాలిక ఉపశమనమే కాని శాశ్వత పరిష్కారము కాదు. ఇటు పాలకులకు ఆర్థిక నష్టమే తప్ప ఏ మాత్రము ప్రయోజనము లేకుండా పోతుంది. అడ్డు అదుపు లేకుండా వాటి సంఖ్యను అపరిమితముగా పెంచుకుంటూ పోయి మన ఆహార ప్రగతి. ఆర్థిక ప్రగతి కి పెద్ద గుది బండలుగా మారిపోన్నాయి. మన మనుగడ మరియు ఉనికి ప్రశ్నార్ధకము అయ్యే పరిస్థితి కళ్ళ ముందు కనబడుతుంది. ఏ మాత్రము ఆలస్యము చేయకుండా స్పందించాల్సిన సమయము ఆసన్నమైనది లేకపోతే భవిష్యత్తులో ఎన్నో పెను సవాళ్లను ఎదుర్కోవాల్సి రావచ్చు. గత పది సంవత్సరాలుగా ప్రజాసేవకుడిగా, ప్రజల మనిషి గా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఒక వరముగా భావించే సహృదయునిగా పేరు తెచ్చుకుంటూ ప్రజల హృదయాలలో గొప్ప నాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. అలాంటి మీరు ఈ కోతుల బెడదకు శాశ్వత పరిష్కారమయిన 'సంతాన నియంత్రణ దవాఖాన'ను మన యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసి ఈ సామాజిక సమస్యను పరిష్కరించవలసినదిగా మీకు సవినయముగా మనవి చేస్తున్నాము.

**సమర్పణ:** మార్త కవిత – వెంకటేశం, మార్త జయశ్రీ – జగదీశ్వర్, మరియు సామాజిక చైతన్య వేదిక సభ్యులు రాజపేట
ఆలేరు నియోజక వర్గ ప్రజలు

# ములకలపల్లి గ్రామంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**సుమారు రూ. 3.50 లక్షల ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందజేత**



**డోర్నకల్ మండలం, మార్చి 29, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో సర్పంచ్ డిఎస్ కళావతి జగదీష్, ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదివారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 3.50 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావుల మౌనిక రామకృష్ణ, వార్డు సభ్యులు గూగులోతు ఉపేందర్, తోట వీరయ్య, ఇంజం రామకృష్ణ, తేజావత్ లచ్చ, ఇట్టి మల్ల బిక్షం పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు డిఎస్ బిక్న నాయక్, బొజ్జ పాంద్రయ్య, శోభన్ బాబు, జిక్కుల రాంబాబు, భూక్యా నుధర్ సింగ్, తేజావత్ ఉపేందర్ తదితరులు హాజరయ్యారు. మారుతి లింగయ్య 33,000 డిఎస్ బుచ్చమ్మ (20,500), షేక్ ఫాతిమా (30,000), రావూరి రామకృష్ణ (60,000), తమ్మినబోయిన భాగ్యలక్ష్మి (15,500), చెన్నబోయిన సుగుణమ్మ (20,500), జంపాల నిరంజన్ (53,000), తేజావత్ లచ్చు (39,000)లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ ని సన్మానించిన ప్రేమాసేవాసదనం సభ్యులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
హైకోర్టు అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్, సీనియర్ న్యాయవాది, పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి, చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ప్రేమసేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆలేరు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం కలుసుకొని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, తన సేవాని రతిని చాటుకుంటూ న్యాయాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షిద్ పాషా, దూడం మధు, చెక్క పరశురాములు తదితరులున్నారు

# డోర్నకల్ పట్టణంలో భారీ అభివృద్ధి ... రూ.2 కోట్లతో బతుకమ్మ చెరువు సుందరీకరణ

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయక్ సహకారంతో మినీ ట్యాంక్ బండ్ పనులు వేగవంతం**




**డోర్నకల్, మార్చి 29, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ పట్టణ సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న బతుకమ్మ చెరువు (మినీ ట్యాంక్ బండ్) సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ప్రత్యేక శ్రద్ధ, సహకారంతో జరుగుతున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలకు ఆకర్షణీయంగా, పండుగల సమయంలో ముఖ్యంగా బతుకమ్మ వేడుకలకు అనుకూలంగా ఈ చెరువును అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనులు చేపట్టారు. చెరువు పరిసరాలను అందంగా తీర్చిదిద్దడం, ట్యాంక్ బండ్ నిర్మాణం, రోడ్లు, లైటింగ్, ప్రజలకు కూర్చునే సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆదివారం నాడు మినీ ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్ వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్ పరిశీలించారు. పనుల నాణ్యత, వేగంపై అధికారులతో సమీక్ష నిర్వహించి, పనులు నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ గారే రమేష్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.పట్టణ ప్రజలకు విశ్రాంతి, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ మినీ ట్యాంక్ బండ్ ఒక ముఖ్య కేంద్రంగా మారుతుందని, బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా

# రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రామేశ్వరంబండ జిహెచ్ఎంసి ఇంద్రపురి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29:** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం రామేశ్వరంబండ పరిధిలోని ఇంద్రపురి కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రామేశ్వరంబండ పరిధిలోని నాలుగు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించడం పట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళిక బద్దంగా నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి, రమేష్, వంకదోత్ రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కావేరి యూనివర్సిటీకి ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా గౌరారం శివారులోని కావేరి యూనివర్సిటీ ఉత్తమ విశ్వవిద్యాలయశీ అవార్డు దక్కించుకుంది. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ హర్ష పోల్సాని అవార్డు అందుకున్నారు. చక్కటి సాంకేతిక నైపుణ్యం, నూతన ఆవిష్కరణలు సత్ఫలితాలిస్తుండగా, విద్యార్థుల పట్ల సంస్థ అంకితభావం, నిబద్ధత, అందుతున్న పరిజ్ఞానం దృష్టిలో పెట్టుకొని కావేరి విశ్వవిద్యాలయానికి ఉత్తమ యూనివర్సిటీ అవార్డు దక్కినట్లు కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. వ్యవసాయం, సాంకేతికత ఆధారిత పరిష్కారాల్లో నూతన పరిశోధన, పరిశ్రమలకు అనుగుణమైన కోర్సులు, స్థిరమైన అభివృద్ధి, ఉన్నత విద్యకు కావేరి యూనివర్సిటీ అందిస్తున్న గొప్ప గుర్తింపుకు ఈ అవార్డు ప్రామాణికంగా నిలిచిందని వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు వివరించారు. హైదరాబాదులో శనివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరైన వారు తెలిపారు.

# టీటీడీలో యాదవులపై వివక్ష ఆపాలి

**సంప్రదాయ హక్కులకు భంగం కలిగించడం తగదు**

**భారత యాదవ సమితి ఆగ్రహం**

**వెంకటేశ్వర్లు యాదవ్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**

**మహబూబాబాద్ టౌన్, మార్చి 28, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ) పరిధిలో యాదవులపై జరుగుతున్న వివక్షను తక్షణమే నిలిపివేయాలని భారత యాదవ సమితి గట్టిగా డిమాండ్ చేసింది. తరతరాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామికి విశ్వాసంతో సేవలందిస్తున్న యాదవులను పక్కన పెట్టి ఇతరులను నియమించేందుకు ప్రయత్నించడం అన్యాయమని మహబూబాబాద్ జిల్లా బారత సమితి జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అదివారం మీడియాతో నాని యాదవ్ మాట్లాడుతూ, తిరుపతిలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న వెంకటేశ్వర్లు యాదవ్‌ను విధుల నుంచి తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేకపోతే యాదవ సమాజం తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి యాదవులకు సన్నిధి గొల్లలుగా సేవ చేసే దైవిక వరం ప్రసాదించారని, ఆ సంప్రదాయం అనాదిగా కొనసాగుతూ వస్తోందని ఆయన గుర్తుచేశారు. అలాంటి ఆచారాలను విస్మరించడం మాత్రమే కాకుండా, వాటిని అణగదొక్కే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు. యాదవులు ఆలయ సేవలో కీలక పాత్ర పోషించారని, వారి సేవలను గుర్తించకుండా తీసుకుంటున్న నిర్ణయాలు బాధాకరమని వ్యాఖ్యానించారు. రాజకీయ అంశాలపై స్పందిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలపై, ముఖ్యంగా యాదవులపై వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ప్రతిసారి యాదవుల హక్కులను పక్కన పెట్టే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో తిరుమలలో ఉన్న గొల్ల మండపాన్ని కూల్చివేయాలనే ప్రయత్నం జరిగినప్పుడు యాదవుల సంఘటిత పోరాటంతో అది నిలిచిపోయిందని ఆయన గుర్తుచేశారు. యాదవుల చారిత్రక సేవలను విస్మరించడం తగదని, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో విశాఖపట్నంలో యాదవ భవన్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం కూడా యాదవులపై ఉన్న వివక్షకే నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి చర్యలు యాదవ సమాజంలో అసంతృప్తిని పెంచుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, వెంకటేశ్వర్లు యాదవ్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో పాటు, యాదవుల సంప్రదాయ హక్కులను రక్షించే చర్యలు చేపట్టాలని దాసరి నాని యాదవ్ కోరారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



**రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి**

# ఉత్సవాలను జయప్రదం చేయాలి

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపు నిచ్చారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఇంద్రవెల్లి మండల సభ్యులతో కలసి జయంతికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ సబ్బండ వర్గాల హక్కులకై జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ అని అన్నారు. ఏప్రిల్ 14న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు తరలి రావాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి, వారు చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేందర్, గౌరవ అధ్యక్షుడు కాంబ్లే మనోజ్, ప్రధాన కార్యదర్శి కాంబ్లే మారుతి,కోశాధికారి కాంబ్లే ఉత్తం, రత్న సాన్వీ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఉపారపు సత్యరాజ్, హెల్ప్ వీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంబ్లే ఆతీశ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులు వాగ్మారే శుద్ధోదన్, గిల్చే నారాయణ, గాయక్వాడ్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆర్థిక సాయం

**మరణించిన ముడు కుటుంబాలకు అందజేత**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో వట్టిపల్లి రాములమ్మ, గుండేటీ సుభద్ర, బిల్ల లావణ్య లు మరణించగా ఆ నిరుపేద కుటుంబాలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత నుండి వచ్చే బియ్యాన్ని కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు వారి కుటుంబ పరిస్థితులు ఎమ్మెల్యే కి వివరిస్తామని ఆర్థికంగా అండగా ఉంటామని జిల్లా కార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మశాలి సంఘం, కురుమ సంఘం, రజక సంఘం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డోర్నకల్‌లో అభివృద్ధి దూసుకుపోతోంది

**రాత్రి పగలు తేడా లేకుండా సైడ్ డ్రైనేజ్ పనులు**

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేగవంతం చేస్తున్న అధికారులు**



**డోర్నకల్, మార్చి 29, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** డోర్నకల్ పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతూ ప్రజలకు సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం రాత్రి 12 గంటల వరకు సైడ్ డ్రైనేజ్ పనులు నిరంతరాయంగా కొనసాగించడం గమనార్హం. పనులు ఆలస్యం కాకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా మున్సిపల్ అధికారులు కృషి చేస్తున్నారు. డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్ స్వయంగా పనుల దగ్గర ఉండి పర్యవేక్షించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాత్రి వేళల్లో కూడా పనులు కొనసాగించడం వల్ల ట్రాఫిక్ మరియు ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు వేగంగా సాగుతుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ యంత్రాంగాన్ని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వాంగుడోత్ వీరన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, కాంగ్రెస్ నాయకుడు మల్లం అనిల్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోమారం కురుమ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్నం బాలరాజు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం సోమారం గ్రామ కురుమ సంఘం ఎన్నికలు పెద్ద కురుమ పుప్పాల పెద్దిరాజు, సెల్వోజి పుప్పాల నర్సయ్య, కుల సభ్యుల సమక్షంలో అధ్యక్షుడు ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా చిన్నం బాలరాజు కురుమ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా పుప్పాల సత్తయ్య, గౌరవ సలహాదారుడు బండ లింగయ్య,ప్రధాన కార్యదర్శిగా పుప్పాల సిద్ధులు, కార్యదర్శిగా పుప్పాల శ్రీకాంత్, కోశాధికారిగా బండ నరేష్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చౌదరపల్లి సిద్ధులు, కర్రే బీరప్ప, పుప్పాల కాంత్ కుమార్, చిన్నం మహేష్,పుప్పాల మహేష్,పుప్పాల శివకృష్ణ, ఈ సందర్భంగా అధ్యక్షులు చిన్నం బాలరాజు మాట్లాడుతూ.... కురుమ సంఘం మరింత అభివృద్ధి చెందేలా, సభ్యుల ఐక్యత పెరిగి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తానని సంఘం వ్యవస్థ కోసం అహర్నిశల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దహెగాంలో రేషన్ బియ్యం పట్టివేత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్ఐ ఆధ్వర్యంలో బాబాజీ నివాసంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల సమయంలో సుమారు 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. వెంటనే బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తూ విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలా ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన దుర్వినియోగం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

## రాజపేటలో హరేరామ హరేకృష్ణ నామ నగర సంకీర్తన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం నగర సంకీర్తన అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. మర్కుకుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధరశర్మ పర్యవేక్షణలో రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైన నగర సంకీర్తన ప్రధాన వీధుల గుండా హరేరామ హరేకృష్ణ నామ జపంతో కొనసాగింది. పుట్ట హనుమాన్ ఆలయంతో పాటు పలు దేవాలయాల దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని దేవత మూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నంగునూరు జగదాంబ, రేపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత, బోగ లత, పరమేశ్వరి, చామకూర అరుణ, నాళ్ల శేఖర్, నంగునూరు రాజు, డాక్టర్ బోగ జ్ఞానేందర్, సట్టు నాని, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహికంగా భావానంద అష్టకం పఠించారు

## రాజపేట లో వీర హనుమాన్ విజయాత్ర కరపత్రాల పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రాజపేట మండల ప్రఖండ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహక బృందం తెలిపారు. ఆదివారం ఏకాదశి పర్వదినం రోజున శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆహ్వాన పత్రాలకు ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఉదయం 9 గంటలకు రాజపేటలోని వివేకానంద చౌరస్తా నుండి విజయ యాత్ర ప్రారంభం అవుతుందని గాంధీ చౌరస్తా అంబేద్కర్ నగర్ శివాజీ చౌరస్తా నెహ్రూ నగర్ నుండి గ్రామపంచాయతీ వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు భక్తులు హనుమాన్ మాల ధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీ.హెచ్.పి అధ్యక్షులు డాక్టర్ బోగ జ్ఞానేందర్, సట్టు నాని, ఉప్పల రమేష్, నంగునూరు రాజు, కూనూరు బిక్షపతి లకు ఆహ్వాన పత్రాలు అందజేశారు.

# జాతీయ మెగా లోక్-అదాలత్ కు అపూర్వ స్పందన.. 4868 కేసుల్లో విజయవంతంగా రాజీ

**సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ: 1.42 కోట్లు తిరిగి బాధితులకు అందేలా కోర్ట్ ఆదేశాలు.**

**అద్భుత సమన్వయం, అంకితభావంతో లోక్-అదాలత్‌ను సక్సెస్ చేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందిపై ఎస్పీ ప్రశంసలు.**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, సంగారెడ్డి ప్రతినిధి:** జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి 717 -- ఐపిసి కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని, 2722- ఇ-పెట్టి, 1429 - డిడి కేసులలో అడ్మిషన్/ జరిమాజన విధించడం జరిగింది. సైబర్ నేరాలకు సంభందించి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 73 సైబర్ క్రైమ్ కేసులలో రూ: 1.32 కోట్లు, ఎఫ్ఐఆర్ లేకుండా 88 కేసులలో 10.83 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు కోర్ట్ నుండి అనుమతి పొందడం జరిగిందని అన్నారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు సమఉజ్జులు ఉంటారని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు.

**ప్రత్యేక ఘటన :** 2021లో సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో భార్యాభర్తల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించి, ఐదేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు జాతీయ లోక్-అదాలత్ ద్వారా ముగింపు పలికారు. మురళి--శ్రీలేఖ దంపతులను మళ్లీ ఏకం చేసి కుటుంబాన్ని కలిపారు. ఈ సందర్భంగా వారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా పోలీసుల అత్యుత్తమ పనితీరును కొనియాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో చూపిన కట్టుబాటు, సమన్వయం, సేవా భావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన ప్రదర్శనతో జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ఎస్పీ గర్వంగా తెలిపారు.జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు పి.పి లు, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, డి4సి- డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐ, కోర్ట్ డ్యూటీ అధికాలు, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# హార్మ్యూజ్ వద్ద ఉద్రిక్తతలతో ఇంధన ధరలను ఏకంగా 200 శాతం పెంచేసిన పాకిస్థాన్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29 :**
పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతలు.. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌ను మరింత దెబ్బ తీస్తున్నాయి. ముఖ్యంగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేయడంతో.. అంతర్జాతీయంగా చమురు సరఫరాకు తీవ్ర ఆటంకాలు కలగడంతో పాకిస్థాన్ ప్రభుత్వం ఇంధన ధరలను భారీగా పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా విలాసవంతమైన వాహనాల్లో వాడే హై ఆక్టేన్ ఇంధనంపై లెవీని ఏకంగా మూడు రెట్లు పెంచింది. లీటరుకు రూ. 100గా ఉన్న లెవీని ఇప్పుడు రూ. 300కు పెంచుతున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆదివారం ప్రకటించారు.

**ఇంధన ధరలను ఏకంగా 200 శాతం పెంచేసిన పాకిస్థాన్**

**ధనికులపై భారం.. పేదలకు ఊరట?**

హై ఆక్టేన్ ధరను ఏకంగా రూ. 200 పెంచడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నెలకు సుమారు 9 బిలియన్ రూపాయల అదనపు ఆదాయం వస్తుందని ప్రధాని షరీఫ్ వెల్లడించారు. "ఈ నిర్ణయం వల్ల దేశంలోని సంపన్న వర్గంపై భారం పడుతుంది తప్ప.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది కలగదు. దీని ద్వారా వచ్చే ఆదాను పేదలకు ఉపశమనం కలిగించే పథకాలకు మళ్లిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పెంపు వల్ల ప్రజారవాణా ఛార్జీలు పెరగవని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ.. పరోక్షంగా ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.కేవలం హై ఆక్టేన్ మాత్రమే కాదు ఈ నెల ప్రారంభంలోనే అంటే మార్చి 6వ తేదీనే.. పాకిస్థాన్ పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 55 చొప్పున పెంచింది. ఈ పెంపుతో పెట్రోల్ ధర రూ. 266.17 నుంచి రూ. 321.17కు చేరింది. అలాగే డీజిల్ ధర రూ. 280.86 నుంచి రూ. 335.86కు పెరిగింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఆకాశాన్ని తాకడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణం కాగా.. పాక్ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఆకాశాన్ని తాకుతున్న విమాన ప్రయాణ ఛార్జీలు..**

చమురు ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనాలపైనే కాదు విమానాల్లోనూ కనిపిస్తోంది. జెట్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలు పెరగడంతో పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ ఇప్పటికే టికెట్ ధరలను భారీగా పెంచాయి. కరాచీ-లాహోర్, కరాచీ-ఇస్లామాబాద్ వంటి ప్రధాన రూట్లలో టికెట్ ధరలు రూ. 2,800 నుంచి రూ. 5,000 వరకు పెరిగాయి. అంతేకాకుండా విదేశీ ప్రయాణాలపై భారం మరింత ఎక్కువగా ఉంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే విమాన టికెట్లు రూ. 15,000 వరకు పెరగగా, ఇతర దేశాలకు వెళ్లే టికెట్లు ఏకంగా రూ. 28,000 వరకు ఎక్కువ అయ్యాయి.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి గోడప్రతులు ఆవిష్కరణ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని తెలంగాణ జాతీయ మాల మహానాడు కార్యాలయం వద్ద మాల మహానాడు జిల్లా కమిటీ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ముల్కల శుభాష్,(రిటైర్డ్ ఎం ఆర్ ఓ), జిల్లా అధ్యక్షులు పరుస వెంకటేష్, ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి, ఉపాధ్యక్షులు పత్తి మల్లేష్, రెడ్డి గోపి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ కర్ణాకర్ ను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని మేరు కుల దైవం శ్రీ జటగిరి శంకర దాసమయ్య ఆశీస్సులతో మేరు మఠం ప్రధాన అనుచరులు కొత్తకొండ కరుణాకర్, ములుగు రాజు, ప్రతిరోజు నిరుపేద జీవితాలకు సేవ చేయడం, కొలనుపాక గ్రామానికి వచ్చే భక్తులకు, భోజనాలు ఏర్పాటు చేయడంలో కృషి చేస్తున్న కరుణాకర్ ని శ్రీలక్ష్మి వీరనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంకం రుషిందర్, భోగ శ్రీనివాస్, తేరాల నరసింహులు, అంకం రాజు, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## సిసి భీంరావు ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల పరీక్ష




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29 , కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని టి డబ్లు పి ఎస్ స్కూల్ నాగు గుడా గోపెర వయోజన విద్య పరీక్ష నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వయో విద్య కార్యక్రమంలో భాగంగా తిర్యాని మండలంలోని టి డబ్లు పి ఎస్ స్కూల్ నాగు గుడా గోపారా నిర్వహించారు. దాదాపుగా 27 మంది ఈ పరీక్షలు నిరక్షరాశులు హాజరైనట్లు సిసి భీంరావు తెలిపారు ప్రతిభను గుర్తించేందుకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేందోర్ దేవుబాయి, వివో ఏ సోనేరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలకు చెందిన సప్లిమెంట్లను తీసుకుంటున్నారా..? అయితే జాగ్రత్త..!



మారిన మన ఆహారపు అలవాట్ల కారణంగా మనలో చాలా మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దీంతో చాలా మంది శరీరానికి కావల్సిన పోషకాల కోసం సప్లిమెంట్స్ పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. నిద్రపోవడానికి, జుట్టు, చర్మ ఆరోగ్యానికి, ఎముకల ఆరోగ్యానికి, మానసిక స్థితి మెరుగుపడడానికి ఇలా ప్రతి దానికి సప్లిమెంట్స్ మనకు మార్కెట్ లో లభిస్తున్నాయి. వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు కూడా. ఇక సప్లిమెంట్స్ ను వైద్యుల సూచనలు లేకుండా కూడా చాలా మంది ఇష్టం వచ్చినట్టు ఉపయోగిస్తున్నారు. అయితే ఈ సప్లిమెంట్స్ ను ఎలా, ఎప్పుడు వాడుతున్నారు అనే అంశాలపై వాటిని మన శరీరం గ్రహించే విధానం, వాటి వల్ల మనకు కలిగే ఉపయోగాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వాటిని వాడే విధానం తెలియకపోవడం వల్ల వాటిని ఉపయోగించినప్పటికీ ఫలితం ఉండదని వారు చెబుతున్నారు. కనుక ఐరన్ నుండి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల వరకు వివిధ రకాల సప్లిమెంట్స్ ను ఏవిధంగా తీసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

**ఐరన్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..**

ఐరన్ సప్లిమెంట్స్ ను చాలా మంది ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని రోజూ వాడుతూ ఉంటారు. ఇలా రోజూ వాడడం అంత మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. వీటిని రెండు రోజులకు ఒకసారి వేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వారు తెలియజేస్తున్నారు. ఐరన్ సప్లిమెంట్స్ ను అతిగా తీసుకోవడం వల్ల మలబద్దకం, కడుపు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఒమెగా 3 సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ ఇవి చేపల వాసన వస్తాయని చాలా మంది చెబుతూ ఉంటారు. ఈ వాసన తొలగిపోవాలంటే ఈ సప్లిమెంట్స్ ను ఫ్రిజ్ లో నిల్వ చేయాలని వారు సూచిస్తున్నారు. అలాగే ఇవి వేడికి త్వరగా ఆక్సీకరణం చెందుతాయి కనుక వీటిని ఫ్రిజ్ లో నిల్వ చేయడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

**ఫైబర్, విటమిన్ డి..**

ఫైబర్ సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది ఉపయోగిస్తారు. అయితే వీటిని వాడే వారు తగినంత నీటిని తాగడం చాలా ముఖ్యం. నీటిని ఎక్కువగా తాగకుండా ఫైబర్ సప్లిమెంట్స్ ను వాడడం వల్ల కడుపు ఉబ్బరం వచ్చే అవకాశం ఉంటుంది. కనుక 10 గ్రాముల ఫైబర్ కు 9 ఔన్సుల నీరు తాగాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక విటమిన్ డి సప్లిమెంట్స్ తీసుకునే వారు దీనిని విటమిన్ కె2 తో కలిపి తీసుకోవాలి. విటమిన్ డి తీసుకుంటే క్యాల్షియంను మీ ఎముకల్లోకి, ధమనుల్లోకి పంపడానికి విటమిన్ కె2 తో కలిపి తీసుకోవాలి. అలాగే ప్రోబయోటిక్స్ తీసుకునే వారు వెంటనే యాంటీ బయాటిక్ మందులను వాడకూడదు. ప్రోబయోటిక్స్ తీసుకున్న 2 లేదా 3 గంటల తరువాత మాత్రమే యాంటీ బయాటిక్ మందులను వాడాలి. అదే విధంగా జిమ్ కి వెళ్లే వారు క్రియాటిన్ సప్లిమెంట్స్ ను ఎక్కువగా తీసుకుంటారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం సమస్య వచ్చే అవకాశం ఉంది. కనుక వీటిని తక్కువ మోతాదులో రోజుకు రెండు సార్లు తీసుకునే ప్రయత్నం చేయాలి.

**జింక్, మెగ్నీషియం..**

రోగనిరోధక శక్తిని పెంచడంలో జింక్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. కానీ వీటిని ఇతర సప్లిమెంట్స్ తో కలిపి తీసుకోవడం వల్ల శరీరం జింక్ ను ఎక్కువగా శోషించదు. జింక్ సప్లిమెంట్స్ ను తీసుకునే వారు వీటిని క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్స్ తో కలిపి తీసుకోకపోవడం మంచిది. ఈ మధ్య కాలంలో చాలా మంది మెగ్నీషియం సప్లిమెంట్స్ ను కూడా తీసుకుంటున్నారు. నిద్ర నాణ్యతను పెంచడంలో మెగ్నీషియం పాత్ర ఎంతో ఉంది. అయితే మీరు ఎటువంటి మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకుంటున్నారు అనేది ముఖ్యం. నిద్ర కోసం ఈ సప్లిమెంట్స్ ను తీసుకునే వారు మెగ్నీషియం గ్లైసినేట్ ను తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఈ విధంగా సప్లిమెంట్స్ ను తీసుకునే విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, వీటిని తీసుకునే సరైన విధానం తెలియకపోతే మనం అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు సలహా ఇస్తున్నారు. అయితే సప్లిమెంట్స్ ఏవైనా సరే వైద్య సలహా మేరకు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. సొంత వైద్యం పనికిరాదు. లేదంటే అనేక అనారోగ్య సమస్యలు లేదా దుష్ప్రభావాల బారిన పడాల్సి వస్తుంది.

### కాకర ఆకులతోనూ అనేక లాభాలు..

## తరచూ తీసుకోవడం మరిచిపోవద్దు..



చేదుగా ఉండే కాకరకాయలను కూడా మనం ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటాం. ఇతర కూరగాయల లాగా కాకరకాయలు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కేవలం కాకరకాయలే కాకుండా కాకరకాయ ఆకులు కూడా మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని మీకు తెలుసా.. కాకరకాయల లాగా కాకర ఆకులు కూడా అనేక పోషకాలను, యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. సాంప్రదాయ వైద్యంలో వీటిని అనేక సమస్యలకు నివారణగా ఉపయోగిస్తారు. కాకర ఆకుల్లో విటమిన్ ఎ, సి, ఫోలేట్, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహంతో బాధపడే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు..**

ఈ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్దకాన్ని తగ్గించడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. కాకర ఆకుల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాం. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని పెంచడంలో ఎంతో సహాయపడతాయి. ఈ ఆకుల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా బరువు తగ్గడంలో కూడా ఇవి మనకు దోహదపడతాయి. కాకర ఆకులు కాలేయ పనితీరుకు కూడా మద్దతును ఇస్తాయి. శరీరం నుండి వ్యర్థాలను తొలగించడంలో కాలేయానికి ఇవి మద్దతును ఇస్తాయి. తద్వారా శరీర మొత్తం ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇవి ఎంతో దోహదం చేస్తాయి.

**ఇలా తీసుకోవచ్చు..**

ఇలా అనేక రకాలుగా కాకర ఆకులు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులతో నేరుగా జ్యూస్ చేసి అందులో నిమ్మరసం కలిపి తీసుకోవచ్చు. అలాగే అరటిపండ్లు, ఆపిల్ పండ్లు వంటి వాటితో కలిపి స్మూతీగా చేసి తీసుకోవచ్చు. కాకర ఆకులు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ మధుమేహం ఉన్న వారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ ఆకులను తీసుకునే ముందు చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలి. ఎందుకంటే కాకరఆకులు చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గిస్తాయి. ఇవి డయాబెటిస్ మందులతో కలిసినప్పుడు చక్కెర స్థాయిలు మరింత తగ్గి హైపోగ్లైసీమియాకు దారి తీసే అవకాశం ఉంది. కనుక వీటిని తీసుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## నీ తమ్ముడిపై సిద్ధమైతే.. నా తమ్ముడిపై నేనూ సిద్ధం:

### సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్

**హైదరాబాద్ పల్స్ న్యూస్ మార్చ్ 29, మెయిన్ డెస్క్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ్ముడు చేసిన అవినీతిపై హౌస్ కమిటీ విచారణకు సిద్ధమైతే నేనూ మా తమ్ముడిపై హౌస్ కమిటీ విచారణకు సిద్ధం అని మాజీ మంత్రి, శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. హౌస్ కమిటీ వద్దు.. సీఐడీ విచారణ వద్దు.. ఇద్దరం కలిసి సిట్టింగ్ జడ్జితో విచారణకు వెళ్దామన్నారు. ఈ విషయంలో విచారణకు రేవంత్ రెడ్డికి దమ్ముందా అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్?లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీ అవినీతి కి పాల్పడిందని అందరికీ అర్థం అయిందని, ప్రభుత్వం డిఫెన్స్ లో పడింది కాబట్టి ముఖ్యమంత్రి ఎదురు దాడి చేస్తోందన్నారని ఆరోపించారు. సమాధానం లేదు కాబట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.





**ఒక తప్పు కోసం పది తప్పులు:**

ప్రభుత్వంలో అవినీతిని కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు కాబట్టే ఆయన్ను బెదిరిస్తున్నారన్నారు. అసెంబ్లీలో నోటితో చెప్పలేని భాష మాట్లాడిన రేవంత్ రెడ్డిని ఎథిక్స్ కమిటీ ముందు నిలబెట్టాలన్నారు. మంత్రి తప్పు చేశారని అందరికీ అర్థం అయిందని మైనింగ్?లో అవినీతిపై సీబీ సీఐడి కాదు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలంటున్నామన్నారు. పొంగులేటి మంత్రిగా ఉంటే విచారణ సజావుగా సాగదని అందుకే మంత్రిని డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి కి 28 లక్షల పెనాల్టీ వేశారు. ఆ పెనాల్టీ కట్టలేదు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చర్యలు తీసుకోలేదు. సభలో ఒక తప్పును కప్పి పుచ్చుకోవడానికి పది తప్పులు చేశారన్నారు. 20 అంశాలపై విచారణ చేయించాలని స్పీకర్ కు లేఖ ఇచ్చామని వీటిపైన సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. మైక్ కోసం నాలుగున్నర గంటల పాటు నిలబడ్డాము అయినా మైక్ ఇవ్వలేదన్నారు. పొంగులేటిపై హౌస్ కమిటీ వేసే ధైర్యం మీకు లేదన్నారు. రేపు ఉదయం తెలంగాణ భవన్ నుంచి మా కార్యాచరణ ఉంటుందని రేపు ఏమి చేయాలో మాకు ప్లాన్ ఉందన్నారు.

## ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. రాష్ట్ర పోలీసు ఉద్యోగాల్లో మాజీ అగ్నివీర్లకు 20% రిజర్వ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, ఢిల్లీ డెస్క్:** దేశ రాజధాని ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఢిల్లీ పోలీసు శాఖలోని తమ కానిస్టేబుల్ (ఎగ్జిక్యూటివ్) పోస్టులలో 20 శాతాన్ని మాజీ అగ్నివీర్‌లకు రిజర్వ్ చేయనున్నారు. వీరికి శారీరక సామర్థ్య పరీక్ష నుంచి మినహాయింపు తో పాటు, గరిష్ట వయోపరిమితిలో సడలింపు కూడా ఇవ్వనున్నారు. అలాగే సాయుధ దళాలలో నాలుగేళ్ల పదవి కాలం తర్వాత అగ్నివీర్‌లను భద్రతా దళాలలోకి చేర్చుకోవాలన్న కేంద్రం యొక్క విస్తృత ప్రణాళికకు అనుగుణంగా, దళం యొక్క నియామక విధానాన్ని అధికారికం చేస్తూ, శుక్రవారం జారీ చేయబడిన ఢిల్లీ పోలీస్ శాఖ నిబంధనలు, 1980కి చేసిన సవరణలలో భాగంగా ఈ చర్య తీసుకున్నారు. దీనికి సంబంధించిన రాత పరీక్షలు, శారీరక అర్హతలు సహా నియామక పరీక్షలను నిర్వహించడానికి వివరణాత్మక విధానాలను పోలీస్ కమిషనర్ విడిగా జారీ చేయనున్నట్లు ఢిల్లీ పోలీస్ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయం మాజీ అగ్ని వీరులతో పాటు, కొత్తగా ఢిల్లీ నుంచి అగ్ని వీరులుగా వెళ్లాలనుకునే యువతకు ఎంతో మేలు చేయనుంది.

## కలెక్టర్ ఆదేశాలతో రాజపేట మండలంలో ఉల్లాస్ కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, పిడి ల సలహాల సూచనల మేరకు ఆదివారం రాజపేట మండలంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజన విద్య కు సంబంధించిన ఎఫ్ఎల్ఎన్ఏటి, ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు. మండలంలో మొత్తం 754 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఏపీఎం బొమ్మ నరహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సీసీలు, విఏ ఓ లు పాల్గొన్నారు.

## మూలమలుపులో పల్టీ కొట్టిన ట్రాక్టర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 29, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మండలం పెద్దమిడిసిలేరు గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ట్రాక్టర్ పల్టి ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా మోరుపల్లి పంచాయతీ జబ్బగట్ల గ్రామానికి చెందిన వలసకూలీలు నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూనవరం మండలం పొట్లాయిగూడెం గ్రామంలో మిర్చి కోతలు కోసేందుకు వెల్లారు. విప్ప పువ్వులు రాలే సమయం కావడం వారంతా ఆదివారం తిరిగి తమ స్వగ్రామానికి పయనమయ్యారు. పెద్దమిడిసిలేరు గ్రామం వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో డ్రైవర్ మడకం ఉంగయ్యతో పాటు లక్ష్మి, నంగయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. స్ధానికులు వెంటనే చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.